



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 131 | శనివారం 18 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# ఖనిజాల విలువెంతో తేల్చండి

- దానికోసం సమగ్ర అధ్యయనం చేయండి
- సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం
- విలువ జోడింపుతో మరింత ఆదాయం వస్తుందని సూచన
- వడ్డెర్లకు లీజుల్లో 15 శాతం రిజర్వేషన్



**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల మొత్తం విలువెంతో తేల్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలోని సచివాలయంలో గనుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనికోసం సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. పొరుగు రాష్ట్రాల్లో విలువ జోడింపుతో అధిక ఆదాయాన్ని పొందుతున్నట్లు చెప్పారు. మన రాష్ట్రంలోనూ అందుకు తగిన విధంగా ప్లాన్ రూపొందించాలని అన్నారు. విలువ జోడిస్తే రూ.20 వేల కోట్ల నుంచి 30 వేల కోట్లు ఆదాయాన్ని ఖనిజాల నుండి ఆర్జించే అవకాశం ఉంటుందని చెప్పారు. మైనింగ్ కోసం పెండింగ్‌లో ఉన్న 6,500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. వడ్డెర్లకు మైనింగ్ లీజుల్లో కేటాయింపుల అంశంపై విధానాన్ని రూపొందించాలని ఆదేశించారు. వడ్డెర్ల, సొసైటీలకు 15 శాతం మేర గనుల్లో రిజర్వేషన్ కల్పించే అంశాన్ని వచ్చే మంత్రివర్గ సమావేశంలో చర్చించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు ఎంఎస్ఎంఇలుగా ఎదిగేందుకు ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని సూచించారు. రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్‌తో పాటు విలువ జోడింపుతో అధిక ఆదాయం సాధించే ఆస్కారం ఉందన్నారు. కడపలో నిర్మించనున్న ఉక్కు ఫ్యాక్టరీకి ముడి ఇనుప ఖనిజం సరఫరాపైన అధ్యయనం చేయాలన్నారు.

- మిగతా 2లో..

# ఇలాగే నిద్రలో కొనసాగండి

- టీటీడీని ఉద్దేశించి హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- పరకామణి అక్రమాల వ్యవహారంలో కౌంటర్‌కు సమయం కోరడంపై అసహనం
- ఓ దశలో టీటీడీ ఈవో హాజరుకు ఆదేశం
- స్టాండింగ్ కౌన్సిల్ అభ్యర్థనతో ఉపసంహరణ



**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబరు 17:** టీటీడీ పరకామణిలో జరిగిన కుంభకోణం, లోక్ అదాలత్‌లో కేసు ఉపసంహరణ వ్యవహారంలో కౌంటర్ వేసేందుకు మరింత సమయం కోరడం పట్ల హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "ఇలాగే నిద్రలో కొనసాగండి" అని టీటీడీని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్ వినతిపై టీటీడీ ఎలాంటి చర్యలు తీసుకుందో తాము తెలుసుకోవాలని భావించామని, కేసు వివరాలను కోర్టు ముందు ఉంచే ఉద్దేశం టీటీడీకి లేనట్లు కనబడతోందని వ్యాఖ్యానించింది. ఓ దశలో ఈ వ్యవహారంపై వివరణ ఇచ్చేందుకు టీటీడీ ఈవో హాజరుకు ఆదేశించింది. అయితే, టీటీడీ తరఫున స్టాండింగ్ కౌన్సిల్ పదేపద్దే అభ్యర్థించడంతో కౌంటర్ దాఖలుకు సమయం ఇచ్చేందుకు రూ.20 వేలు ఖర్చుల కింద చెల్లించాలని స్పష్టం చేసింది. దీనికి అంగీకరిస్తే వారం సమయం ఇస్తామని, హాజరు నుంచి ఈవోకు మినహాయింపు ఇస్తామని స్పష్టం చేసింది. దీనికి స్టాండింగ్ కౌన్సిల్ అంగీకరించడంతో సొమ్మును ఏపీ అడ్వొకేట్ అసోసియేషన్ వద్ద జమ చేయాలని ఆదేశించింది.

- మిగతా 2లో..

# పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 'తేజస్ Mk1A'



**హైదరాబాద్-సూర్యవాస్తవం, అక్టోబర్ 17:** భారతదేశ స్వదేశీ యుద్ధ విమానం తేజస్ Mk1A, శుక్రవారం నాసిక్‌లో తన మొదటి అధికారిక విమానయానాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ విమానాన్ని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL) తయారు చేసింది. ఇదే కార్యక్రమం వేదికగా LCA(లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్) కోసం HAL మూడవ ఉత్పత్తి లైన్, HTT-40 శిక్షణా విమానం కోసం దాని రెండవ ఉత్పత్తి లైన్ ప్రారంభించారు. వీటిని భారతదేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో కీలక ముందు అడుగుగా నిపుణులు పేర్కొన్నారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన యుద్ధ విమానం తేజస్. ఇది 4.5 తరం బహుళ పాత్ర పోషించే యుద్ధ విమానం. అంటే ఇది ఏకకాలంలో వాయు, భూమి, సముద్ర దాడుల మిషన్లను నిర్వహించగలదు. తేజస్ Mk1 విమానం ఇప్పటికే వైమానిక దళంతో సేవలో ఉంది. కానీ ఇది Mk1A అధునాతన వెర్షన్. ఈ కొత్త యుద్ధ విమానాలు సరికొత్త సాంకేతికతలను కలిగి ఉంటాయి. వీటి రాకతో భారత వైమానిక దళం మరింత శక్తివంతం అవుతుందని రక్షణ వర్గాలు పేర్కొన్నాయి.

# 2027 జనాభా లెక్కలకు కేంద్రం సిద్ధం

**- వచ్చే నెల నుంచే కసరత్తు - కేంద్ర హౌం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ**




**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** 2027 జనాభా లెక్కలకు కేంద్రం సిద్ధమైంది. దీనికి సంబంధించిన కసరత్తు కూడా వచ్చే నెల నుంచే ప్రారంభం కానున్నట్టు కేంద్ర హౌంమంత్రిత్వశాఖ శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2027 జనాభా లెక్కల మొదటి దశకు సంబంధించిన ముందస్తు సర్వే 2025 నవంబర్‌లో నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ ప్రక్రియ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎంపిక చేసిన నమూనా ప్రాంతాల్లో గృహ జాబితా, గృహ గణనను కవర్ చేస్తుంది. 2027 జనాభా లెక్కల మొదటి దశ కోసం చేపట్టిన ముందస్తు సర్వేను సులభతరం చేయడానికి 1948 జనాభా లెక్కల చట్టంలోని నిబంధనలను పొడిగిస్తూ నేడు హౌం వ్యవహారాల మంత్రిత్వశాఖ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. భారత రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ కుమార్ నారాయణ్ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం 2027లో చేపట్టే జనాభా లెక్కలకు వచ్చే నెల నవంబర్ 10 నుంచి 30 వరకు ముందస్తు సర్వే చేపట్టనున్నట్టు తెలిపింది. నివాసితులకు నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించింది. ప్రధాన సర్వేకు ముందు వారు డిజిటల్‌గా సమాచారాన్ని ఇవ్వడానికి వీలు కల్పించింది. కాగా, 2027లో చేపట్టబోయే దేశవ్యాప్త జనాభా లెక్కల సేకరణకు ముందు ఈ ముందస్తు సర్వే చేపట్టడం ద్వారా కార్యాచరణలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కో వడానికి, పద్ధతులను మెరుగుపరచుకోవడానికి సహాయపడుతుందని మంత్రిత్వశాఖ అధికారులు తెలిపారు. వచ్చే నెలలో చేపట్టబోయే ముందస్తు సర్వేలో పౌరులు చురుగ్గా పాల్గొనాలని నారాయణ్ విజ్ఞప్తి చేశారు. ఈ ముంద స్తు సమగ్ర సర్వే నిజ జనాభా గణనకు దోహదపడుతుందని ఆయన అన్నారు. 2027లో రెండు దశల్లో జనాభా లెక్కలు నిర్వహించబడుతాయని, ఇందులో కులగణన కూడా చేపట్టనున్నట్టు కేంద్ర హౌం మంత్రిత్వ శాఖ తెలిపింది.

# ఆయుధం వీడి

- జన జీవన స్రవంతిలోకి మావోయిస్టు అగ్ర నేత ఆశన్న
- మరో 208మంది కూడా..
- వీరిలో 110మంది మహిళలు
- పోరు వదల్లేదు.. ఇకపై రాజ్యాంగబద్ధంగా పని: ఆశన్న
- ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి సమక్షంలో భారీగా ఆయుధాల అప్పగింత



**హైదరాబాద్-సూర్యవాస్తవం, అక్టోబరు 17:** దాదాపు మూడు న్నర దశాబ్దాల సాయుధ పోరాటానికి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కెళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న వీడ్కోలు పలికారు. ఆయనతోపాటు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు భాస్కర్ (రాజ్‌మాన్ మాంఢవీ), రాజు సలాం, వెన్ను దట్టి (సంతు), మాడ్ డివిజన్ కార్యదర్శి రణిత సహా మొత్తం 208 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడారు. వీరిలో 110 మంది మహిళలు ఉండగా, 98 మంది పురుషులు. జగదల్‌పూర్‌లోని పోలీస్ లైన్‌లో ఛత్తీసగఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి సమక్షంలో శుక్రవారం వీరంతా ఆయుధాలు అప్పగించారు. దేశంలో ఇంత భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం మావోయిస్టు చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ లొంగుబాటు చరిత్రలో నిలిచిపోతుందని సీఎం విష్ణుదేవ్ సాయి అన్నారు. కాగా, గడిచిన మూడు రోజుల్లోనే 348 మంది మావోయిస్టులు మహారాష్ట్ర, ఛత్తీసగఢ్‌ల్లో జన జీవన స్రవంతిలో కలిశారు.

**ఎర్ర గులాబీలతో స్వాగతం**

కాంకేర్ జిల్లా నుంచి 60 మంది, బీజాపూర్ నుంచి 148 మంది మావోయిస్టులు గురువారం అడవుల నుంచి బయటకు వచ్చి జన జీవన స్రవంతిలో కలిసిన సంగతి తెలిసిందే. వీరిని ప్రత్యేక బస్సుల్లో జగదల్‌పూర్‌లోని పోలీస్ లైన్ కార్యాలయానికి తరలించారు. శుక్రవారం ఉదయం వారిని సీఎం సభ ప్రాంగణం వద్దకు బస్సుల్లో తీసుకొచ్చారు. కొంతమంది మావోయిస్టులు డ్రెస్ కోడ్ మార్చగా.. మరి కొంతమంది సివిల్ దుస్తుల్లో వచ్చారు. అత్యధికులు మాత్రం మావోయిస్టు పార్టీ డ్రెస్ కోడ్‌లోనే అక్కడికి చేరుకున్నారు. ఛత్తీసగఢ్ డీజీపీ అరుణ్ దేవ్ గౌతమ్ వారికి స్వాగతం పలికారు. శాంతి, ప్రేమ, నూతన జీవితానికి గుర్తుగా రాజ్యాంగం పుస్తకం, ఎర్ర గులాబీ అందజేశారు. ఆశన్నను మాత్రం కారులో సభా ప్రాంగణానికి తీసుకొచ్చారు. లొంగిపోయిన 208 మంది మావోయిస్టులు ఇప్పటి వరకు తాము వాడిన 153 తుపాకులను అప్పగించారు. వాటిలో ఎల్ఎంజీ తుపాకీ 1, ఏకే 47 తుపాకులు 19, ఇన్సాస్ తుపాకులు 23, ఎల్ఎల్ఆర్ 17, 303 రైఫిళ్లు 36, కార్బన్ 4, బీజీఎల్

- మిగతా 2లో..

**మౌనంగా కనిపించిన అన్నలు**

లొంగిపోవడానికి వచ్చిన మావోయిస్టులు మౌనంగా కనిపించారు. వారి ముఖాల్లో ఏమాత్రం చిరునవ్వు కనిపించలేదు. బస్సులు దిగిన దగ్గర నుంచి పోలీసులు చెప్పినట్లు చేశారు. కార్యక్రమం ముగింపులో లొంగిపోయిన అందరితో రాజ్యాంగంపై ప్రమాణం చేయించారు. కాగా, "నేటి నక్సల్స్ లొంగుబాటు చారిత్రక విజయం. లొంగిపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లపాటు ఆర్థిక సాయం అందిస్తుంది. ఇల్లు, భూమి కూడా ఇస్తాం" అని విష్ణుదేవ్‌సాయి వ్యాఖ్యానించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి విజయ శర్మ మాట్లాడుతూ, లొంగిపోయిన వారు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ)లో చేరతామంటే అవకాశం కల్పిస్తామని, డీఆర్‌జీలో కేవలం 10 శాతం మాత్రమే లొంగిపోయిన నక్సల్స్ ఉన్నారని తెలిపారు.

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ఖనిజాల విలువెంతో తేల్చండి

(మొదటి పేజీ తరువాయి)

**ఉచిత ఇసుక ప్రయోజనం ప్రజలకే దక్కాలి**

ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంతో ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను వినియోగించుకుని దుర్వినియోగం చేసే అవకాశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలన్నారు. ఈ సీజన్‌లో 66.50 లక్షల టన్నుల ఇసుకను నిల్వ చేశామని, ప్రస్తుతం అన్ని స్టాక్ పాయింట్లలోను 43 లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు ఈ సందర్భంగా సిఎంకు వివరించారు. చిట్టచివరి వ్యక్తికీ ప్రయోజనం దక్కేలా ఇసుక పంపిణీ ఉండాలన్నారు. లోడింగ్‌తోపాటు రవాణాకు అతి తక్కువ వ్యయం అయ్యేలా చూడాలని సూచించారు. అంతరాష్ట్ర సరిహద్దుల్లోని అన్ని రూట్లలో పెట్టిన సిసి కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలన్నారు. ఆర్‌టిజిఎస్‌లో ఉచిత పంపిణీ విధానంపై పర్యవేక్షించాలన్నారు. ఈ సమీక్షకు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖ ఉన్నతాధికారులు ముకేష్ కుమార్ మీనా, ప్రవీణ్ కుమార్, ఆర్‌టిజిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## ఆయుధం వీడి

(మొదటి పేజీ తరువాయి)

తుపాకులు 11, 12 బోర్ తుపాకులు 41, పిస్తోలు ఒకటి ఉన్నాయి.

**మావోయిస్టుల్లో చీలికలు తీవ్రతరం**

మావోయిస్టు ఉద్యమంలో చీలికలు తీవ్ర రూపం దాల్చాయని, ఆయు?ధాలు వదిలి లొంగిపోయేందుకు ఇంకా చాలామంది మావోయిస్టులు సిద్ధంగా ఉన్నారని ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు (సోను, భూపతి) తమకు చెప్పినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. "ఉద్యమం రెండు గ్రూపులుగా చీలిపోయింది. శాంతి చర్చలను కోరుతున్న సోను, ఆశన్న, రాజ్‌మాన్ మందావీ తదితరులు ఒక గ్రూపు కాగా, ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్న దేవ్‌జీ, హిడ్మా, ప్రభాకర్ తదితరులు మరో గ్రూపుగా ఏర్పడ్డారు" అని పేర్కొన్నాయి.

**తుపాకులు అప్పగించడంపై అన్నల గుర్రు!**

ఆయుధాలు వీడాలని లేఖలు రాస్తూ మహారాష్ట్ర, ఛత్తీసగఢ్‌లో లొంగిపోయిన కేంద్ర కమిటీ మాజీ సభ్యులు అభయ్, ఆశన్నపై మావోయిస్టు పార్టీ గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితమే కేంద్ర కమిటీ ఓ లేఖ విడుదల చేసింది. "లొంగిపోవడం మీ వ్యక్తిగత అభిప్రాయం. అది పార్టీ అభిప్రాయం కాదు" అని అందులో స్పష్టం చేసింది. లొంగిపోతే లొంగిపోవాలని, కానీ, పార్టీ ఇచ్చిన తుపాకులను పార్టీకి అప్పగించి లొంగిపోవాలంటూ వారికి సూచించింది. తుపాకులు ఇవ్వకపోతే పీఎల్‌జీఏతో దాడి చేయిస్తామని కూడా హెచ్చరించింది. కానీ, అభయ్, ఆశన్నలు తమ దళాలతో లొంగిపోతూ భారీగా ఆయుధాలను అప్పగించారు ఈ నేపథ్యంలో, 200పైగా తుపాకులను పోలీసులకు అప్పగించడంపై మావోయిస్టు అగ్రనాయకత్వం గుర్రుగా ఉందన్న వార్తలొస్తున్నాయి.

## కారులో మంటలు..ప్రయాణికులు క్షేమం

**రంగారెడ్డి-సూర్యవాస్తవం, అక్టోబర్ 17:**

మైలార్దేవ్పల్లి పోలీస్టేషన్ పరిధిలో పెను ప్రమాదం తప్పింది. నడుస్తున్న డస్టర్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆందోళన రేపాయి.సమయస్ఫూర్తితో డ్రైవర్ వెంటనే కారును పక్కకు ఆపి, బయటకు దూకడంతో ప్రాణాపాయం తప్పింది.మంటలు గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే చేరుకొని మంటలను ఆర్పివేశారు. ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సంతకాల ప్రజా ఉద్యమానికి అపూర్వ స్పందన

– దేవినేని అవినాశ్

**విజయవాడ-సూర్యవాస్తవం, అక్టోబర్ 17:**

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైయస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తోందని ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ కృష్ణలంక భ్రమరాంబ పురం లో జరిగిన వైఎస్ఆర్సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ...పేద, మధ్య తరగతి వర్గాల విద్యార్థుల కోసం 20 మెడికల్ కాలేజీలను జగన్ ప్రభుత్వం రాష్ట్రానికి తీసుకువచ్చిందన్నారు. ఆ కాలేజీలను ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేయాలని చూస్తోందన్నారు. పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్యను చంద్రబాబు ప్రభుత్వం దూరం చేయాలని కుట్ర చేస్తోందన్నారు. టిడిపి ప్రభుత్వం లోకేష్ కు చెందిన బంధువులకు మెడికల్ కాలేజీలను అప్పగించాలని చూస్తోందనీ, వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి వైసిపి శ్రీకారం చుట్టిందనీ వివరించారు. ఎన్టీఆర్ జిల్లాలో ఈనెల 10 వతేది నుంచి రచ్చబండ కార్యక్రమం సంతకాల సేకరణ మొదలైందన్నారు. ప్రజల నుంచి సంతకాలు సేకరించడమే కాకుండా జగన్ ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. అదే సమయంలో...కూటమి అప్రజాస్వామిక పాలన ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. రానున్న నవంబర్ 22 వ తేదీ వరకు ఈ కార్యక్రమం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందనీ, రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గంలోనూ 60 వేల సంతకాలు సేకరిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 28 వతేదిన ప్రతి నియోజకవర్గంలో ర్యాలీ చేస్తామని, నవంబర్ 12న జిల్లా స్థాయి కార్యక్రమం విజయవాడలో ఉంటుందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయంలో కూటమి ప్రభుత్వం వెనకడుగు వేసే వరకు వైఎస్ఆర్సిపి గా పోరాటం చేస్తామని అవినాష్ వివరించారు.

## దోమలగూడా బంగారం దోచుకుపోయిన కేసులో నిందితుడు అరెస్టు

**హైదరాబాద్-సూర్యవాస్తవం, అక్టోబర్ 17:**

12 అక్టోబర్ రోజు దోమలగూడా పీఎస్ పరిధిలోని హెరిటేజ్ అపార్ట్మెంట్స్ లో ఉన్న వృద్ధి దంపతులపై దాడి చేసి బంగారు ఆభరణాలు దోచుకుపోయిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసారు. సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి కేసులు వివరాలు వెల్లడించారు. బాధితుల ఇంట్లో కేర్ టేకర్ గా పని చేస్తున్న గోవర్ధన్ ఘటన జరిగిన రోజు నుండి కనిపించకపోవడంతో అనుమానం వచ్చింది. వృద్ధ దంపతుల బంధువులు కూడా అతనిపైనే అనుమానం వ్యక్తం చేయడంతో గోవర్ధన్ ఈ నేరనికి పాల్పడినట్లు ప్రాధమికంగా నిర్ధారణ చేసి దర్యాప్తు చేసాము. దాడి జరిగిన మరుసటి రోజు ఇంట్లో పని చేసే అవిడ చూసి చెప్పిన తర్వాత ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. కేర్ టేకర్ గోవర్ధన్ ను అతని స్వస్థలం కుందేరు విలేజ్, కంకిపాడు మండలం, కృష్ణ జిల్లాలో అరెస్ట్ చేసామని అన్నారు. ఏజెన్సీ ద్వారా గోవర్ధన్ ఇంట్లో పనికి పెట్టుకున్నారు వృద్ద దంపతులు.. ఆన్లైన్ బెట్టింగ్, చెడు వ్యసనాలకు బానిసై ఈజీ మని కోసం ఈ నేరానికి పాల్పడ్డాడు. వృద్ధ దంపతులపై రోకలి బండతో దాడి చేసి బంగారు ఆభరణాలు తీసుకెళ్లాడు. కంకిపాడు ముత్తూట్ లో బంగారు ఆభరణాలు పెట్టి 3 లక్షల రూపాయలు తీసుకున్నాడు. ఇంట్లో పని చేసే వారిని ఏజెన్సీల ద్వారా తీసుకునేటప్పుడు అన్ని జాగ్రత్తలు, వ్యక్తి ఒక్క బ్యాక్ గ్రౌండ్ ఎంక్వరీ చేయాలని సూచిస్తున్నామని అన్నారు.

# ఇలాగే నిద్రలో కొనసాగండి

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు సీఐడీ సమర్పించిన రికార్డులను కోర్టు ముందు ఉంచాలని రిజిస్ట్రార్(జ్యుడీషియల్)ను ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 27కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. 2023లో అప్పటి వైసీపీ హయాంలో టీటీడీ పరకామణిలో జరిగిన కుంభకోణంపై సీఐడీతో దర్యాప్తు జరిపించాలని సమర్పించిన వినతిని టీటీడీ ఈవో పరిగణనలోకి తీసుకోలేదు. దీనిని చట్టవిరుద్ధమైన చర్యగా ప్రకటించాలని కోరుతూ జర్నలిస్ట్ ఎం. శ్రీనివాసులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పరకామణిలో విధులు నిర్వహిస్తున్న టీటీడీ ఉద్యోగి సీవీ రవికుమార్ డాలర్ల రూపంలో పెద్దఎత్తున నగదు, బంగారాన్ని అపహరించారని పేర్కొన్నారు. ఈ విషయంలో నమోదైన కేసును టీటీడీ బోర్డు తీర్మానం, అప్పటి ఈవో అనుమతి లేకుండానే 2023 సెప్టెంబరు 9న లోక్ అదాలత్ వద్ద అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి వై. సతీశ్‌కుమార్, నిందితుడు రవికుమార్‌తో రాజీ చేసుకున్నారని వివరించారు. లోక్‌అదాలత్ వద్ద రాజీ చేసుకోవడాన్ని కోర్టు తప్పుబట్టింది. దాని ఉత్తర్వులను సస్పెండ్ చేసింది. ఈ కేసుతో ముడిపడిన తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ రికార్డులు, లోక్ అదాలత్ ప్రొసీడింగ్స్, టీటీడీ బోర్డు తీర్మానాలు, ప్రొసీడింగ్స్‌ను తక్షణం స్వాధీనం చేసుకోవాలని, వాటిని సీల్డ్ కవర్‌లో కోర్టు ముందు ఉంచాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులు అమలుకాకపోవడంతో పోలీస్ వ్యవస్థ నిర్లిప్తతపై గత విచారణలో న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేసుకి సంబంధించిన రికార్డులు అన్నింటినీ తక్షణం సీజ్ చేసి ఈ నెల 17న(శుక్రవారం) తమ ముందు ఉంచాలని సీఐడీ డీజీని ఆదేశించిన విషయం తెలిసిందే. శుక్రవారం వ్యాజ్యం మరోసారి విచారణకు వచ్చింది.

**రికార్డులు సమర్పించాం: సీఐడీ**

హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా రికార్డులన్నింటినీ సీజ్ చేసి రిజిస్ట్రార్ జ్యుడీషియల్ వద్ద జమ చేసినట్లు సీఐడీ నివేదించింది. ఉద్యోగి సీవీ రవికుమార్ తరఫున సీనియర్ న్యాయవాది సి. నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. ప్రస్తుత వ్యవహారంలో విజిలెన్స్ విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించిందన్నారు. దానిని కోర్టు ముందు ఉంచేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. టీటీడీ తరఫున స్టాండింగ్ కౌన్సిల్ శ్రీనివాసబాబు వాదనలు వినిపిస్తూ.. కౌంటర్ వేసేందుకు సమయం ఇవ్వాలని అభ్యర్థించారు. సమగ్ర కౌంటర్ వేసేందుకు అదనపు సమాచారం ఇవ్వాలని టీటీడీని కోరినట్టు తెలిపారు. ప్రస్తుత ఘటనకు సంబంధించి వాస్తవాలను నిర్ధారించేందుకు టీటీడీ తన పరిధిలోని అన్ని శాఖల అధిపతులతో సమావేశం నిర్వహిస్తోందన్నారు. సీఎసవో అందుబాటులో లేకపోవడంతో సమావేశం వాయిదా పడిందన్నారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుని.. "ప్రక్రియను మరో రెండేళ్లు కొనసాగనీయండి." అని అసహనం వ్యక్తం చేశారు.

# విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోండి

– రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి-సూర్యవాస్తవం, అక్టోబర్ 17:**

బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లలో చదివే విద్యార్థులకు కంటికి రెప్పల్లా, సొంత బిడ్డల్లా చూసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రోజూ కురుస్తున్న వర్షాలు, మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వారానికోసారి సమీపంలో ఉన్న పీహెచ్సీ వైద్యులతో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు ప్రతి రోజూ హాస్టళ్లను సందర్శించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్ల వార్డెన్లు, ఎంజేపీ స్కూళ్ల ప్రిన్సిపాళ్లతో మంత్రి సవిత శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హాస్టళ్లలో పారిశుధ్యంపై తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు వేడి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలన్నారు. వసతి గృహాల పరిసరాలను, మరుగుదొడ్లు, బాత్ రూమ్ లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. హాస్టళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా స్థానిక సంస్థల సాయంతో ఫాగింగ్ చేయించాలని మంత్రి సవిత ఆదేశించారు.

# కోమటిరెడ్డి అసంతృప్తి

**నల్గొండ-సూర్యవాస్తవం, అక్టోబరు 17:**

పార్టీ కోసం ఆస్తులు అమ్ముకున్నా, ప్రయోజనం దక్కలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి దక్కకపోవడంతో కాంగ్రెస్ అధిష్టానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీని కాపాడేందుకు ఆస్తులు అమ్ముకున్నాను కానీ పార్టీ తనను మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన నలుగురికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవులు ఇచ్చారు, కానీ తనకు మాత్రం మంత్రి పదవి ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. తనతో పాటు బీజేపీ నుండి వచ్చిన వివేక్ వెంకటస్వామిని కూడా మంత్రి పదవి వరించింది, వివేక్ కుమారుడు గడ్డం వంశీకి పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇచ్చారు కానీ పార్టీ కోసం ఎంతో చేసిన తనను పక్కన పెట్టారని ఆరోపించారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని ఎంతో కష్టపడ్డాను. అయినా కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి మోసం చేశారు. ఎంపీ ఎన్నికల సమయంలోనూ భువనగిరి స్థానాన్ని గెలిపిస్తే మంత్రి పదవి అని మరోసారి హామీ ఇచ్చారు. నాకు మంత్రి రాకుండా కొందరు నేతలు అడ్డుకుంటున్నారు. అధిష్టానం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రయోజనాలు దక్కాలని' మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.ప్రతి రాష్ట్రంలో వైన్స్ షాపు నిర్వాహణకుగానూ ఎక్సైజ్ శాఖ నిబంధనలు పాటించాలి. అయితే మునుగోడు నియోజకవర్గంలో తాను చెప్పే విషయాలు పాటించాలంటూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సొంత నిబంధనలు ఖరారు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో సంచలనంగా మారడం తెలిసిందే. నియోజకవర్గంలోని మునుగోడు, గట్టుప్పల్, నాంపల్లి, చండూరు, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాడానికి కొన్ని కండీషన్లు పెట్టారు. ముఖ్యంగా మండలానికి చెందినవారే మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వారు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో వైన్ షాపులకు టెండర్లు వేసే వారు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకే మద్యం విక్రయించాలి. వైన్ షాపులు ఊరి బయట ఉండాలి. వైన్స్ షాపుల్లో సిట్టింగ్ నడపకూడదు. బెల్ట్ షాపులకు వైన్స్ షాపులు మద్యం అమ్మకూడదు. అసలు టెండర్లు వేసే సమయంలో ఎలాంటి సిండికేట్ ఉండొద్దు అని కోమట 'రెడ్డ రాజగోపాల్ రెడ్డి కండీషన్లు పెట్టారు. ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయడం, జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు బెల్ట్ షాపుల నిర్మూలన, మహిళా సాధికారతే తన లక్ష్యమని ఉద్దేశాన్ని స్పష్టం చేశారు. తన కండీషన్లు, సూచించిన విషయాలు ఎవరిని ఇబ్బంది పెట్టాలని కాదని, మునుగోడు నియోజకవర్గ ప్రజలు, యువత మద్యం మత్తును వదిలాలి.. అందరూ ఆర్థికంగా ఎదగాలన్నది తన కోరిక అన్నారు.

### బోధి పాఠశాలలో గణాంక దినోత్సవం వేడుకలు

పిడుగురాళ్ల,

బోధి పాఠశాలలో ప్రీ గణాంక దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ దినోత్సవాన్ని భారత గణాంక శాస్త్ర పితామహుడు ప్రొఫెసర్ ప్రసాంత చంద్ర మహాలనోబిస్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు గణాంకాల ప్రాముఖ్యతపై ప్రసంగాలు, చార్టులు, నమూనాలు ప్రదర్శించి మరింత ఆకర్షణీయంగా మార్చారు. వీటిపై గణాంకాలు మన దైనందిన జీవితంలో, ఆర్థిక రంగంలో, పరిశోధనల్లో ఎంత ముఖ్యమో పాఠశాల డైరెక్టర్ కళ్యాణ్ రామ్ వివరించారు. ఈ సందర్భంగా గణాంకాలపై క్విజ్ పోటీ, చిన్న చిన్న బార్ గ్రాఫ్, పై చార్ట్, టాలీ మార్క్స్ పై ఆటల ప్రదర్శన కూడా నిర్వహించబడింది. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ విద్యార్థుల సృజనాత్మకతను అభినందించి, గణాంకాల ద్వారా ప్రపంచాన్ని అర్థం చేసుకునే శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం చివర్లో ధన్యవాదములతో గణాంకాల విలువను గుర్తుచేసుకుంటూ వేడుక ముగిసింది. ఈ కార్యక్రమానికి గణిత ఉపాధ్యాయురాలు జాకీరా కీలక పాత్ర వహించారు.

# యువకుడ్ని కాపాడాలని ఓవైసీ వినతి

**హైదరాబాద్-సూర్యవాస్తవం, అక్టోబరు 17:**

తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ అహ్మద్ అనే యువకుడు రష్యాలో చిక్కుకున్నాడు. నిర్మాణ సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి రష్యాకు పంపిన అహ్మద్‌ను ఉక్రెయిన్‌తో పోరాడేందుకు ఒత్తిడి తెస్తున్నారు. రాజ్‌భవన్‌కు ఎదురుగా నివసిం చే మహ్మద్‌ను ముంబైకి చెందిన 'ట్రస్ట్ కన్స ల్టెన్సీ' యజమాని ఆదిల్ రష్యాలో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. అతడి మాటలు నమ్మిన అహ్మద్ రష్యాకు వెళ్లాడు. ఏప్రిల్ 25, 2025న రష్యాకు చేరుకున్న తర్వాత అతనికి నెల రోజుల పాటు ఎటు వంటి పని ఇప్పించలేదు. ఆ తర్వాత, అత న్ని, మరో 30 మందిని బలవంతంగా ఒక మారుమూల ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ వారికి ఆయుధాలు వాడకంపై శిక్షణ ఇచ్చా రు. ఈ బృందంలో మరో 6 మంది భారతీ యులు కూడా ఉన్నారని సమాచారం. శిక్షణ తర్వాత 26 మందిని ఉక్రెయిన్ సైన్యంతో పోరాడేందుకు రష్యా సరిహద్దుకు పంపారు. దారిలో తన ప్రాణాలను రక్షించుకోవడానికి మహ్మద్ సైనిక వాహనం నుండి దూకేశాడు. ఇలా చేయడంతో మహ్మద్ అహ్మద్ కుడి కాలికి తీవ్రమైన ఫ్రాక్చర్ అయింది. అతని బృందంలోని దాదాపు 17 మంది యుద్ధంలో మరణించారని, వారిని పోరాడమని లేదా చంపేస్తామని బెదిరిస్తున్నారని ఒక ప్రకటన లో తెలిపాడు.ఈ విషయాన్ని పరిశీలించగా బాధితుడి కుటుంబం గురువారం (అక్టోబర్ 16, 2025) నాడు ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని దారుస్సలాంలోని పార్టీ ప్రధాన కార్యాలయం లో కలిసింది. అహ్మద్ భార్యతో సహా అతని కుటుంబ సభ్యులు తమ కుమారుడిని ఈ నరకం నుండి రక్షించమని ఒవైసీని కోరారు. ప్రాణాలతో అహ్మద్‌ను హైదరాబాద్ కు తిరిగి తప్పించేందుకు సహాయం చేయాలని కోరారు.

**భారత రాయబార కార్యాలయానికి ఒవైసీ లేఖ**

అహ్మద్ కుటుంబసభ్యుల కోరిక మేరకు అసదుద్దీన్ ఒవైసీ తక్షణమే స్పందించి మాస్కోలోని భారత రాయబార కార్యాలయానికి ఒక లేఖ రాశారు. నగరానికి చెందిన మహ్మద్ అహ్మద్‌ను వెంటనే తిరిగి రప్పించాలని కోరారు. అదే సమయంలో మహ్మద్ సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చేలా చూడాలని రష్యన్ రాయబారికి కూడా అసదుద్దీన్ లేఖ రాశారు.రష్యాలోని భారత రాయబార కార్యాలయం మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈమెయిల్‌కు సమాధానమిచ్చింది. మహ్మద్ అహ్మద్ వివరాలను రష్యన్ అధికారులకు తెలిపా మని.. రష్యా సైన్యం నుండి అతనిని త్వరగా విడుదల చేయాలని, సురక్షితంగా భారత దేశానికి తిరిగి పంపాలని కోరినట్లు తెలి పింది. భారత రాయబార కార్యాలయం రష్యా సైన్యంలోని భారత పౌరులకు సంబంధించిన కేసులు, సమస్యల్ని ప్రాధాన్యతతో పరిశీలిస్తోందని స్పష్టం చేసింది.

# గవాయిపై జరిగిన దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ ర్యాలీ

**పిడుగురాళ్ల-సూర్యవాస్తవం, అక్టోబర్ 17:**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండల ఇన్చార్జ్ అయినటువంటి మీసాల బాబు ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో బిఆర్ గవాయి మీద జరిగినటువంటి దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఐలాండ్ సెంటర్ నుంచి తహసిల్దార్ ఆఫీస్ వరకు ఈ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యంగా మూడు విషయాల గురించి ప్రస్తావిస్తూ, పిడుగురాళ్ల మండలం ఎమ్మార్వో కి ఇన్చార్జి మీసాల బాబు వినతి పత్రం అందించడం జరిగింది. ఆ మూడు విషయాలు1. గవాయి గారి మీద దాడి చేసిన వారిని సిబిఐ విచారణ ద్వార గుర్తించాలి. 2. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి వారికి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలి 3. ఇటువంటి దాడులు దేశవ్యాప్తంగా పునరావృతం కాకుండా సరైన చర్యలు తీసుకొని ప్రతి సామాన్యునికి ప్రభుత్వాలు మంచి ప్రొటెక్షన్ కలిగించాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వర్ల అగస్టీన్, మండల ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీనివాసరావు, గురజాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వడ్లమూడి కోటేశ్వరి, మాదిగ, రిబ్కా మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షులు వంగిపూరి రాజ, భైరపోగు అగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# వెండితెర వెలుగులే బెటర్

సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి  అడుగుపెట్టడం మన దేశంలో కొత్త కాదు. ఎన్టీఆర్, ఎంజీఆర్, జయలలిత వంటి దిగ్గజాలు వెండితెరపై తమ ఇమేజ్‌ను రాజకీయ విజయాలుగా మలచుకున్నారు. అయితే, ఈ గ్లామరస్ ప్రయాణంలో విజయ శిఖరాలను చేరుకున్నవారు కొందరైతే, క్షేత్రస్థాయి రాజకీయాల కష్టాలు, ఆర్థికపరమైన ఇబ్బందులతో నిరాశకు గురైనవారు ఎంతో మంది ఉన్నారు. రాజకీయాల వల్ల నష్టం తప్ప లాభం లేదని భావించేవారు ఈ మధ్య పెరుగుతున్నారు. తాజాగా కేరళకు చెందిన బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి సురేశ్ గోపీ .., బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు ఈ వాస్తవాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయి.కేరళ నుంచి బీజేపీ తరపున గెలిచి కేంద్ర మంత్రివర్గంలో స్థానం పొందిన సురేశ్ గోపీ, రాజకీయాల్లో లాభం కంటే నష్టమే ఎక్కువని బహిరంగంగా ప్రకటించడం సంచలనం సృష్టించింది. సినిమాలు చేసుకుంటే మంచి ఆదాయం ఉండేదని, కానీ రాజకీయాల్లోకి వచ్చాక ఆదాయం తగ్గిపోయిందని, అవసరాలు తీరడం లేదని ఆయన వాపోయారు. మంత్రి పదవిని వదిలేసి మళ్లీ సినిమాల్లోకి వెళ్లాలని యోచిస్తున్నట్లు చెప్పడం, రాజకీయ జీవితంపై ఆయనకున్న అసంతృప్తిని తెలియజేస్తుంది.దీనికి కొనసాగింపుగా, హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నుంచి లోక్‌సభకు ఎన్నికైన కంగనా రనౌత్  కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సినీ రంగాన్ని, రాజకీయ రంగాన్ని పోల్చుతూ.. రాజకీయం చాలా కష్టమని, పైగా ఇందులో ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువని నిట్టూర్చారు. ఒక నిజాయితీపరుడైన ఎంపీకి వచ్చే జీతం తమ నియోజకవర్గాల్లో పర్యటనలు, పీఏల జీతాలు, ఇతర అవసరాలకు సరిపోవడం లేదని, లక్షల్లో ఖర్చవుతోందని ఆమె వివరించారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే నిజాయితీగా ప్రజా సేవ చేసేందుకు ఎవరూ ముందుకు రారని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ స్థాయి సమస్యలను కూడా తమ వద్దకు ప్రజలు తీసుకొస్తున్నారని, వాటిని సొంత డబ్బుతో పరిష్కరించమని అడుగుతున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు.సినిమా రంగంలో నటులు భారీ పారితోషికాలు అందుకుంటారు. వారికి ఉండే ప్రజాదరణ, స్టార్‌డమ్ తక్కువ కాలంలోనే కోట్లలో ఆదాయాన్ని ఆర్జించి పెడుతుంది. అదే సమయంలో, రాజకీయాలు ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పనిచేసే ప్రజాప్రతినిధులకు ఆదాయం కంటే ఖర్చులే అధికం. సినిమా స్టార్‌గా ఒక్క సినిమాకు కోట్లు తీసుకునేవారు, రాజకీయాల్లోకి వచ్చాక జీతం, అలవెన్సులు మాత్రమే ప్రధాన ఆదాయ వనరుగా ఉంటాయి. ఇది వారి మునుపటి ఆదాయంతో పోలిస్తే చాలా తక్కువ. ప్రజాప్రతినిధి అయిన తర్వాత నియోజకవర్గంలో పర్యటనలు, కార్యకర్తలను, ప్రజలను కలుసుకోవడం, వారి సమస్యలను పరిష్కరించడానికి అయ్యే ఖర్చులు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉంటాయి. నటులకు తెరపై ఉండే గ్లామర్, రాజకీయాల్లో కనిపించదు. ఇక్కడ నిజమైన ప్రజాసేవ, క్షేత్రస్థాయి కష్టాలు, రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయి. సినిమాలు, రాజకీయాలు రెండూ సమయాన్ని, శక్తిని డిమాండ్ చేస్తాయి. సినిమా పారితోషికం కోసం కొంత సమయం కేటాయించి, రాజకీయాలకు పూర్తి న్యాయం చేయలేకపోవడం, లేదా పూర్తిగా సినిమాలను వదులుకోలేకపోవడం వంటి సందిగ్ధత కూడా వారిలో ఆందోళన కలిగిస్తుంది.సురేశ్ గోపీ, కంగనా రనౌత్ వంటి ప్రముఖ నటుల వ్యాఖ్యలు? వెండితెర వెలుగులు, రాజకీయాల క్లిష్టత మధ్య ఉన్న ఆర్థిక, వాస్తవ వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. గోపి కేరళ నుండి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు, బిజెపి అనుభవజ్ఞుడైన సి సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రివర్గంలో తన స్థానంలో నియమించాలని సిఫార్సు చేశారు. మాస్టర్ రాజకీయ సహకారాలను ఆయన హైలైట్ చేస్తూ "నన్ను తొలగించిన తర్వాత సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రిగా చేయాలని నేను నిజాయితీగా చెబుతున్నాను. ఇది కేరళ రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయంగా మారుతుందని నేను నమ్ముతున్నాను" అని అన్నారు. 1994లో సిపిఐ(ఎం) కార్యకర్తలు చేసిన దాడిలో రెండు కాళ్లను కోల్పోయిన రాజకీయ హింస నుండి బయటపడిన మాస్టర్, ఉత్తర కన్నూర్ రాజకీయాల్లో మంచి పేరు సంపాదించారు.మలయాళ సినిమా రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటులలో ఒకరైన సురేష్ గోపి 2016 అక్టోబర్‌లో బిజెపిలో చేరారు. 2024లో త్రిసూర్ నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుండి, గోపి తన సినీ కెరీర్‌ను చాలావరకు నిలిపివేశారు, కానీ తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే నటనకు తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు అనేకసార్లు వ్యక్తం చేశారుప్రజా జీవితంలో నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేయాలంటే, ఆదాయం కంటే ఖర్చులే అధికంగా ఉండే ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో, తగినంత జీతం, అలవెన్సులు లేకపోవడం వల్ల నిస్వార్థ ప్రజాసేవకు అడ్డుగోడగా మారుతుందని ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. సినిమా రంగం నుంచి వచ్చిన సెలబ్రిటీలకు ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోని ఈ ఖర్చుల తత్వం బోధపడుతున్నట్టు కనిపిస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత ఆవేదన మాత్రమే కాదు, భారత రాజకీయాల్లో నిజాయితీగా పనిచేయాలనుకునే ప్రతి ప్రజాప్రతినిధి ఎదుర్కొనే సవాలుకు అద్దం పడుతోంది.

# పరకామణి పాపం ఎవరిది..!




**తిరుమల, సూర్య వాస్తవం, అక్టోబరు 17 :** దేవ దేవుడి సన్నిధి. ఏడు కొండల వాడి ఖజానా. శేషాద్రివాసుడి హుండీ లెక్కించే అవకాశమే అదృష్టం. కానీ అందులో కూడా చేతివాటం ప్రదర్శించి పాపం అంటగట్టుకున్నారు కొందరు. తిరుమల తిరుపతి దేవస్థానం పరికామణి విభాగంలో జరిగిన దొంగతనం కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ 920 డాలర్లు కొట్టేశారని టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది.ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు కరెక్ట్ అన్న వివాదం మొదలైంది. ఈ చోరీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగలేదని..ఓ జర్నలిస్టు హైకోర్టులో పిటిషన్ వేయడంతో మళ్లీ చర్చ స్టార్ట్ అయింది. పరకామణి చోరీ కేసుకు సంబంధించి..ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని హైకోర్టు సూచించింది. అయితే పోలీస్ అధికారులు కోర్టు ఆదేశాలను పాటించలేదని లేటెస్ట్‌గా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా పోలీస్ స్టేషన్లనే మూసివేయండి అంటూ ఘాటుగా స్పందించింది.

దీంతో వెంటనే సీఐడీ అధికారులు రంగంలోకి దిగారు. పరకామణి కేసుకు సంబంధించి టీటీడీ పాలక మండలి తీర్మానాలు.. లోక్ అదాలత్‌లో రాజీ చేసిన ఫైల్స్ అన్ని పరిశీలించారు సీఐడీ అధికారులు. ఆ డాక్యుమెంట్స్ అన్నీ సీజ్ చేశారు. సీసీ పుటేజీను కూడా పరిశీలిస్తున్నామని అధికారులు చెప్తున్నారు. పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్ టౌన్ పీఎస్‌లో రికార్డుల పరిశీలించారు.లోక్ అదాలత్‌లో రాజీ తర్వాత..పరకామణి లెక్కింపులో చోరీ చేసిన రవికుమార్..టీటీడీకి రూ.14 కోట్ల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చినట్లు గుర్తించారు. అయితే రాజీ ద్వారా నిందితుడిపై చర్యలు నిలిపివేయడమే పెద్ద వివాదం అవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి ఈ మధ్యే ప్రెస్‌మీట్ పెట్టి మరీ అప్పటి టీటీడీ పెద్దలపై అలిగేషన్స్ చేశారు. స్వామివారి సొమ్మును స్వాహా చేస్తే చర్యలు తీసుకోకుండా..ప్రైవేటుగా సెటిల్ చేయడమేంటి..అలా చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు.శ్రీవారి హుండీని దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తిని కోర్టులో నిందితుడిగా ప్రవేశపెట్టకుండానే..లోక్ అదాలత్‌లో రాజీచేయడం, అతడు చోరీ చేస్తుండగా సీసీ పుటేజీకి చిక్కడం వంటి బలమైన ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై కూటమి పెద్దలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు.

దాదాపు రూ.వంద కోట్ల వరకు శ్రీవారి హుండీ నుంచి దోచేశారని, 40 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను బినామీ పేర్లతో రాయించుకున్నారని..భూమన కరుణాకర్‌రెడ్డి టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలుఆ మధ్య టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి బయటపెట్టిన వీడియోతో తిరుమల వేదికగా రాజకీయం మరోసారి వేడెక్కింది. అయితే తన మీద వచ్చిన ఆరోపణలపై భూమన కరుణాకర్‌రెడ్డి కూడా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు. తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణిలో దొంగతనం జరిగినట్లు నిరూపిస్తే తల నరుక్కుంటానని సవాల్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రవికుమార్ శ్రీవారి హుండీ లెక్కింపులో దొంగతనం చేశారని భూమన అంటున్నారు.రవికుమార్ కుటుంబ సభ్యులు పాప పరిహారంగా తమ ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని చెప్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పరకామణి చోరీ జరిగిందని..రవికుమార్ అనే వ్యక్తి వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని కూటమి ఆరోపిస్తోంది. ఒక ఉద్యోగి టీటీడీకి రూ.14కోట్లు రాసిచ్చారంటే..శ్రీవారి ఖజానా నుంచి ఎంత కొట్టేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు.పైగా రవికుమార్ నుంచి అప్పుడు టీటీడీలో కీలకంగా ఉన్న నేతలు ఆస్తులు రాయించుకున్నారని కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పుడు సీఐడీ విచారణతో ఇది ఎవరికి మెడకు చుట్టుకుంటుందోనన్న టెన్షన్ మొదలైంది. ఇప్పటికే రోజుకో ఇష్యూ ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు పరకామణి ఎపిసోడ్ ఎటు దారితీయబోతోంతో..ఎవరెవరు బుక్ అవుతారో వేచి చూడాలి మరి.

# పవన్.. స్వపక్షంలో విపక్షం



**కాకినాడ, సూర్య వాస్తవం, అక్టోబరు 17 :** పవన్ కల్యాణ్.. హీరోగా..ఓ పొలిటీషియన్‌గా ఈ పేరే ఓ బ్రాండ్. పార్టీ పెట్టి పదేళ్లు పోరాడిన పవన్..అప్పట్లో వైసీపీ ప్రభుత్వ తీరుపై ఓ రేంజ్‌లో మండిపడేవారు. ఎప్పటికప్పుడు సమస్యలను ఎక్స్‌పోజ్ చేస్తూ..ప్రశ్నించే గళంగా ప్రజల మన్ననలను పొందారు పవర్ స్టార్. ఇప్పుడాయన ఫ్యూర్ పొలిటిషయన్. అయినా సరే తానేం మారలేదంటున్నారు పవన్. ఎప్పుడూ ప్రజల పక్షామే..జనం సమస్యే తన ఎజెండా అన్నట్లుగా కూటమి ప్రభుత్వంలో అపోజిషన్ పాత్ర పోషిస్తున్నారుఏ చిన్న అంశమైన విపక్ష వైసీపీ కంటే పవన్ స్పందిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి హోదాలో ఎక్కడికి వెళ్లినా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పవన్..వాటి పరిష్కారంపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెడుతున్నారు. లేటెస్ట్‌గా కాకినాడ జిల్లాలో సముద్ర కాలుష్యంపై క్షేత్రస్థాయి పర్యటన చేసిన పవన్..పీసీబీ అధికారులతో సమీక్షించి కాలుష్యం నివారణకు పకడ్బందీ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు టైమ్ బాండ్ ఫిక్స్ చేసుకున్నారు. సమస్యలను పరిష్కరించలేని నాడు రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చకు దారి తీశారు.ఇక మంత్రివర్గ సమావేశంలో లులు గ్రూప్ విషయంలో ఏకంగా ప్రశ్నల వర్షమే కురిపించారు పవన్. లులు గ్రూప్ పెట్టే కండిషన్లతో ఏపీకి వచ్చే పెట్టుబడులు ఎన్ని.? ఇచ్చే ఉపాధి ఎంత అనే అంశాలపై ఆయన అధికారులను ప్రశ్నిలు వేస్తూ ఉక్కిరి బిక్కిరి చేసేశారట. ఎంతో విలువైన భూముల ఇస్తే ఆ పరిశ్రమలు ద్వారా స్థానికులకు వచ్చే లబ్ది ఎంత అనేదానిపై పవన్ వాయిస్ రేజ్ చేశారట. ఇక ఉచిత పథకాలు ఎవరికి.? ఎందుకు? అనే కోణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి.ఏపీలో యువత ఉచితాలు, సంక్షేమ పథకాలు అడగడం లేదు..25 సంవత్సరాల భవితను కోరుకుంటున్నారని పవన్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అయితే రాష్ట్ర సర్కారులో కీలక భాగస్వామిగా ఉన్న పవన్..ఉచిత పథకాలు ఎవరూ కోరుకోవడం లేదని చెప్పడం విమర్శలకు దారితీసింది. అయితే తన అభిప్రాయాన్ని ఓపెన్‌గా చెప్పేయడం పవన్ నైజం. అధికారంలోకి వచ్చిన కొత్తలో కాకినాడ రేషన్ బియ్యం ఇష్యూలో సీజ్ ది షిప్ అని అందరి దృష్టిని ఆకర్షించారు.పవన్ వ్యాఖ్యలు కూటమిలో అసంతృప్తి రాగం అన్నట్లుగానే బయటికి కనిపిస్తున్నాయి. కానీ పవన్ కల్యాణ్ రూటెప్పుడు సెపరేటు. ఆయనకు వామపక్ష భావజాలం అంటే ఇష్టం. చేగువేరా సిద్ధాంతాలను తన ప్రసంగాల్లో ప్రస్తావిస్తూ..నిత్యం ప్రశ్నించే గళంగా ఉండేందుకు ఇష్టం పడతారు. ఇప్పుడు అధికారంలో ఉన్నా..కొన్ని విషయాల్లో ప్రజా కోణంలో..ఓపెన్‌గానే తన అభిప్రాయాన్ని చెప్పేస్తున్నారు.

సేనాని కామెంట్స్‌ను వైసీపీ అస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోంది. అధికారంలో ఉండి..పైగా కూటమిలో భాగస్వామిగా కొనసాగుతూ..పవన్ ఫ్యూచర్ బేస్డ్‌గానే వాయిస్ రేజ్ చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రేపటి రోజున ఏదైనా ఇష్యూపై చర్చ జరిగినప్పుడు తాను అప్పుడే వ్యతిరేకించానని చెప్పుకునేందుకు..పైగా ప్రభుత్వంలో ఉన్నా తాను మౌనంగా లేనని చెప్పేందుకే ఎప్పటికప్పుడు తన ఒపీనియన్ వ్యక్తం చేస్తున్నారట.ప్రభుత్వాన్ని మేలుకొలిపేలా..పవన్ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారనే చర్చకు జరుగుతోంది. ప్రభుత్వం తరపున బాధ్యతాయుతమైన నాయకుడిగా.. డిప్యూటీ సీఎం హోదాలోనే రెస్పాండ్ అవుతున్నారే తప్ప..కూటమిలో అసంతృప్తి అనో..మరో రకంగానే డైవర్ట్ చేయాల్సిన అవసరం లేదంటున్నాయి జనసేన వర్గాలు. ఏదేమైనా పవన్ ప్రశ్నించే గళంగానే ఉంటుండటం ఆసక్తిరేపుతోంది.

# రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా రుషికొండ భవనాలు

**విశాఖపట్టణం, సూర్య వాస్తవం, అక్టోబరు 17 :** ఎన్నికలకు ముందు అదే రచ్చ. ఎన్నికలు అయిపోయి..15 నెలలు అవుతున్నా..ఆ భవనాల చుట్టే ఏపీ పాలిటిక్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఆ కట్టడాలు వైసీపీకి చేయాల్సినంత డ్యామేజ్ చేశాయి. కూటమికి కావాల్సిన ప్లస్ పాయింట్‌గా మారాయి. అయినా ఇప్పటివరకు రుషికొండ భవనాలు రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా ఉండిపోతున్నాయి. ప్రతీ నెల రోజులకోసారి ఏదో విధంగా సాగరతీరంలో వైసీపీ హయాంలో కొండను తవ్వేసి కట్టిన కట్టడాల మీదే డిస్కషన్ నడుస్తోంది.ఇప్పుడు మరోసారిలైమ్‌లైట్‌లోకి వచ్చేసింది రుషికొండ ఇష్యూ. విశాఖ సాగర తీరాన వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాల రచ్చ క్లైమాక్స్‌కు చేరేలా కనిపిస్తోంది. సర్కార్ క్యాబినెట్ సబ్‌కమిటీ చర్చలు స్టార్ట్ చేయడంతో..రుషికొండ నిర్మాణాలను దేనికి యూజ్ చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది?ప్రభుత్వమే వాడుకుంటుందా? రిసార్టులు, హోటల్స్ కోసం రెంట్‌కు ఇస్తారా? సబ్ కమిటీ సూచనలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఇదంతా ఇలా ఉండగానే రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మార్చాలని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు వంటి వాళ్లు ప్రతిపాదించడం హాట్ టాపిక్ అవుతోంది.మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి.. రుషికొండ భవనాలను ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిపై చర్చించింది. ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ కట్టడాలతో నెలకు రూ.25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటనెన్స్ ఖర్చులు భరించాల్సి వస్తోందని చెబుతోంది ప్రభుత్వం. గతంలో రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు మంత్రులు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని, ప్రజల అభిప్రాయం ప్రకారం డెసిషన్ తీసుకోవాలి క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. హోటల్స్ నిర్వహణ, మానసిక వికలాంగుల చికిత్సాలయ ఏర్పాటు చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనలు, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తోందట. అయితే ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై ఓ నిర్ణయానికి రావాలని భావిస్తున్నారట.రుషికొండ భవనాలను విషయంలో కూటమి టార్గెట్‌గా వైసీపీ. జగన్ ఫ్యామిలీ సాగర తీరంలో సేద తీరేందుకు..అద్భుతమైన ప్యాలెస్ కట్టారని ముందు నుంచి ఆరోపిస్తూ వస్తోంది కూటమి. అందులో బాత్ టబ్‌లు, లైటింగ్ అరేంజ్‌మెంట్స్..సీ వ్యూ..అంతా జగన్ ఇష్ట ప్రకారం..అతని కుటుంబ సౌఖ్యం కోసం నిర్మించారని విమర్శిస్తున్నారు. ఈ అలిగేషన్స్‌ను తిప్పికొట్టడంతో వైసీపీ ఇప్పటికీ ఫెయిల్ అవుతూ వస్తూనే ఉంది.ఈ క్రమంలో అదే రుషికొండ భవనాలను అస్త్రంగా చేసుకుని జగన్‌ను, వైసీపీని సందర్భం దొరికినప్పుడల్లా ర్యాగింగ్ చేస్తున్నాయి కూటమి పార్టీలు. పైగా మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న ప్రతిపాదనను తెరమీదకు తెచ్చి ఇండైరెక్టుగా జగన్‌ను టార్గెట్ చేస్తోంది. ఇప్పుడు రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న టాక్‌తో..మళ్లీ జగన్‌ను ర్యాగింగ్ చేస్తోంది కూటమి. రుషికొండ భవనాలపై ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండబోతుందో.. రియాక్షన్ ఏంటో చూడాలి మరి.

పుట్టపర్తి బలిజ సంఘం ఆధ్వర్యంలో...

## శ్రీకృష్ణ దేవరాయల వర్ధంతి వేడుకలు



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** పుట్టపర్తి బలిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయల వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతోమంది నాయకుల మహనీయుల జయంతి, వర్తంతి లు రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిర్వహిస్తున్నారు, కానీ దక్షిణ బా రతదేశ లొ ఉన్న ఇప్పటి ప్రాచీన దేవాలయాలు అతి పెద్ద చెరువులు కుంటలు రహదారులు, చెరువులకు అనుసంధానం గా కాలువలు శ్రీకృష్ణ దేవరాయల వారి పాలనలో ప్రజా శ్రేయస్సు కోసం నిర్మించాబడ్డవి అవి ఇప్పటి ఎంతో ఉపయోగం లొ ఉన్నాయనీ, రైతులు ప్రజలు కొన్ని తరాలు పాటు భవిషత్ లొ ఉపయోగం లోదక్షిణ భారత దేశంలో ప్రజలకు ఎంతో ఉపయోగం లొ ఉన్నాయి అలాంటి మహనీయునిని ప్రభుత్వాలు గుర్తించకుండా వారి వర్ధంతులు, జయంతులు, పట్టాభిషేక మహొూత్సవం ఉత్సవాలు ,ప్రభుత్వం తరుపున జపకపోవడం చాలా బాధాకరమని సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు, ఇకనైనా రాబోవు రోజుల లోనైనా కార్యక్రమం లు ప్రభుత్వం తరుపున జరిపే లా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్య మంత్రి ని కొరారు. అదేవిధంగా రాయలవారి విగ్రహాల ఏర్పాటు కు బలిజ కాపు సంఘాలు వారు కోరిన చోట ప్రభుత్వం స్థలము కేటాయించి ఎలాంటి ఇబ్బందులు కల్పించకుండా అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది .ఈ కార్యక్రమం లొ బలిజ సంగం నాయకులు చింతాదామోదర్ తొట్ల గంగాధర్ సుబ్బు ,రాము బొగ్గరం శ్రీనివాసులు, ఆంజనేయులు ,బాలగంగాధర్, మారుతి, అల్లాడి జయరాం, పూల శివ, దాసరి శ్రీనివాసులు, ఉక్కలం పద్మావతి ,ఉమాదేవి, లక్ష్మికుమారి ,గంగమ్మ, భాగ్యమ్మ ,దాసరి ,శంకర్, సూరి , వెంకటగారిపల్లి హరి, చలపతి , ఓబుళపతి ,నాగరాజు ,కుర్మనాయకులు సూర్య నారాయణ, రాచువారిపల్లి రామాంజి, సీతా రామయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి లో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

### - పుట్టపర్తి మున్సిపల్ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకల నాటికి పుట్టపర్తి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు, పుట్టపర్తి మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్,డి ఈ నరసింహమూర్తి , కాంట్రాక్టర్లు రాజ్ పుత్ , ఇంజనీర్లు సత్యనారాయణ , స్వాతి తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. పట్టణంలో పారిశుధ్యం లేకుండా ఎంతో శుభ్రంగా తీర్చిదిద్దాలని కోరారు. పడమర గేట్ వైపు ప్రధాన తారు రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఇంజనీర్లకు సూచించారు, పట్టణంలో మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా అండర్ గ్రౌండ్ నుంచి బయటకు పంపే మోటార్ యంత్రాల ద్వారా మురుగునీటినీ బయటకు పంపించాలని అధికారులకు సూచించారు. నిత్యం పట్టణంలో పారిశుధ్యం త్రాగునీరు వీధిలైట్లు సీసీ రోడ్లు ప్రధాన రహదారులపై మట్టి చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచే విధంగా మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. చిత్రావతి బ్రిడ్జ వద్ద కోటి 20 లక్షలతో జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ నిధులతో పార్కు అభివృద్ధి పనులను, స్నానపు ఘాట్స్ నిర్మాణ పనులను పరిశీలించి వాటి పురోగతిపై అక్కడున్న ఇంజనీర్లు, కాంట్రాక్టర్ల తో అడిగి తెలుసుకున్నారు. నవంబర్ 10 లోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. పుట్టపర్తి పట్టణం వీధిలైట్లతో అత్యంత సుందరీకరణ పట్టణంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా టపాసులు విక్రయించినా.. నిల్వ ఉంచినా చర్యలు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** జిల్లాలో నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా టపాసులు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. బాణసంచా విక్రయ లైసెన్స్ కల్గిన దుకాణదారులు మాత్రమే అమ్మాలని... మిగితా ఎవరు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దీపావళి పురస్కరించుకుని జిల్లాలో టపాసుల అక్రమ విక్రయాలు జరుగకుండా ఉండేందుకు... లైసెన్స్ కల్గిన దుకాణదారులు పాటించాల్సిన నియమ నిబంధనలు... ప్రజలు, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై ఆయన శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయన మాటల్లోనే... శాశ్వత తాత్కాలిక లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలి. తాత్కాలిక లైసెన్సుదారులు ప్రభుత్వ యంత్రాంగం సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. నియమ నిబంధనలు పక్కాగా పాటించాలి. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి. ఆ పరిసరాల్లో ఏమి చేయాలో... ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి. 18 సంవత్సరాలలోపు పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదు. దీపావళి పర్వదినం జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలి. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలి. పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు టపాసులు కాల్చాలి. ఇళ్లలోపల కాకుండా బయట ఖాళీ ప్రదేశాల్లో బాణసంచా కాల్చాలి. తారాజువ్వల్లాంటి టపాసులను గడ్డి వాములు, గుడిసెలు, పెట్రోలు బంకులు వద్ద కాల్చరాదు. విద్యుత్ తీగలు, చెట్లు కింద కాలిస్తే ప్రమాదం జరిగే వీలుంది. బాణసంచా కాల్చేటప్పుడు సింథటిక్ దుస్తులు కాకుండా తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి. సరదా కోసం చేతులతో పట్టుకుని టపాసులు కాల్చరాదు. బాణసంచాను దీపాలు, లాంతర్లు దగ్గర ఉంచరాదు. వంట గది కిటికీలు మూసేయాలి. అగ్గిపెట్టె, లైటర్ల దగ్గర టపాసులు ఉంచరాదు. పొడగాటి అగరబత్తులు, కొవ్వొత్తుల ద్వారానే కాల్చాలి. రెండు బకెట్ల నీటిని సిద్ధంగా ఉంచుకోవాలి. సగం కాలిన, ఆరిపోయిన టపాసులను తిరిగి కాల్చే ప్రయత్నం చేయరాదు. జిల్లాలో ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా... అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 100/112 లేదా సబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేయాలి. బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వలపై సమాచారాన్ని చేరవేసిన వెంటనే తగు చర్యలు తీసుకోవడంతో పాటు సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### - జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం అక్టోబర్ 17:** రాబోయే దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకునేందుకు వీలుగా, అన్నమయ్య జిల్లాలో బాణసంచా విక్రయాలు, నిల్వలపై జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ శుక్రవారం కఠిన నిబంధనలను ప్రకటించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పక పాటించాలని, ఉల్లంఘిస్తే పేలుడు పదార్థాల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అవాంఛనీయ ఘటనలను నివారించేందుకు తక్షణమే ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

బాణసంచా తయారీ, నిల్వ, విక్రయించే దుకాణాలు/గోడౌన్లకు సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతి తప్పనిసరి. నిల్వలపై, ఫైర్ సేఫ్టీ నిబంధనల అమలుపై పోలీస్ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారు. విక్రయాలు జనవాసాలు, విద్యాసంస్థలు, వైద్యశాలలకు దూరంగా, అధికారులు సూచించిన సురక్షిత ప్రదేశాలలోనే జరగాలి. దుకాణాల మధ్య కనీస దూరం పాటించడం తప్పనిసరి. ప్రతి విక్రయ కేంద్రం వద్ద తప్పనిసరిగా అగ్ని నిరోధక సిలిండర్లు, బకెట్లలో పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలి. బాణసంచా ఉన్న ప్రదేశాలలో సిగరెట్లు తాగడం, మండే స్వభావం ఉన్న వస్తువులను (పెట్రోల్, అగ్గి పెట్టెలు) అనుమతించరాదు. 18 సంవత్సరాలలోపు పిల్లలను బాణసంచా విక్రయాలు లేదా తయారీ పనుల్లో ఉంచుకోరాదు.

**ప్రజలకు జిల్లా ఎస్పీ ప్రత్యేక విజ్ఞప్తి..**

పటాకులు కాల్చేటప్పుడు చిన్నపిల్లలకు పెద్దవాళ్లు పక్కన ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గడ్డివాములు, పశువుల పాకలు, పెట్రోల్ బంక్ల దగ్గర పటాకులు కాల్చవద్దు. పటాకులు కాల్చేటప్పుడు కాటన్ డ్రెస్సులు (నూలు దుస్తులు) మాత్రమే ధరించాలి. బాణసంచా అక్రమ విక్రయాలు లేదా నిల్వలకు సంబంధించిన సమాచారం తెలిస్తే, వెంటనే డయల్ 100 లేదా 112 నెంబర్లకు కాల్ చేసి తెలియజేయండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయన్నారు. జిల్లా ప్రజలందరూ నిబంధనలు పాటించి, ప్రమాద రహిత దీపావళి జరుపుకోవాలని ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు కోరారు."అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు" అని ఆయన పునరుద్ఘాటించారు.

# బాలికలకు ఆరోగ్య భద్రత ముఖ్యం

### డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్





**గుంతకల్ -సూర్య వాస్తవం,అక్టోబర్ 17:**

ప్రస్తుత పరిస్థితులలో బాలికలకు ఆరోగ్య భద్రత ముఖ్యం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోనే ఉర్దూ మున్సిపల్ హైస్కూల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు ఆరోగ్యం భద్రత అనే అంశంపై ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ రోజు బాలికల హక్కులు, వారి విద్య, ఆరోగ్యం, భద్రత సమాన అవకాశాలపై ప్రజల్లో అవగాహన కల్పించే లన్నారు. సమాజంలో బాలిక ఒక కుటుంబానికి వెలుగు, ఒక తరం అభివృద్ధికి మూలమని పేర్కొన్నారు. బాలికల విద్యలో, ఆరోగ్యంలో, అవకాశాలలో ఈ పరిస్థితి మారాలంటే మనమందరం కలసి కృషి చేయాలని తెలిపారు. ఇందుకు వైద్య ఆరోగ్య, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖలతో కలిసి ఎన్నో ప్రచార అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ గ్రేస్ పద్మలత, వార్డు హెల్త్ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన

# కలెక్టర్ నిశాంత్ కుమార్





అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం అక్టోబర్ 17: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిలు శుక్రవారం సాయంత్రం రాయచోటి లోని జూనియర్ కళాశాల గ్రౌండ్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన షాపింగ్ స్టాళ్లు ఫుడ్ కోర్టులను సందర్శించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వం 8,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అంగీకరించిందన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో వాణిజ్య పన్నుల శాఖ డిఆర్డిఏ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ ను ప్రజలందరూ సందర్శించి జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరుతున్న లబ్ధిపై అవగాహన పెంచుకొని వస్తువుల మరియు సేవల వినియోగాన్ని పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ప్రజలందరూ అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ కు విచ్చేసి జీఎస్టి తగ్గింపు పై అవగాహన పెంచుకొని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందించే లబ్ధిని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నాలుగు వారాలపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని నేటి నుండి మూడు రోజులపాటు అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ కు జిల్లా ప్రజలందరూ విచ్చేసి అన్ని కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా కోరారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు షాపింగ్ ఫెస్టివల్ కు వచ్చిన ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్డీవో శ్రీనివాస్, పిడి డిఆర్డిఏ సత్యనారాయణ, రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, టూరిజం శాఖ అధికారి నాగభూషణం, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## గంగంపల్లి లో సూపర్ జి ఎస్ టి- సూపర్ సేవింగ్స్

# డోర్ టూ డోర్ కార్యక్రమం






**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 17:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ జి ఎస్ టి- సూపర్ సేవింగ్స్ డోర్ టూ డోర్ కార్యక్రమం శుక్రవారం టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో గోరంట్ల మండలం లోని గంగంపల్లి గ్రామం లో డోర్ టూ డోర్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు మరియు రాష్ట్ర హస్త కళా అభివృద్ధి డైరెక్టర్ సోమశేఖర్, గ్రామ అధ్యక్షుడు రుద్ర,మాజీ సర్పంచ్ రామస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ పూల గంగాధర్,గ్రామ సీనియర్ నాయకులు మంచాల చంద్రశేఖర్, నరసింహులు, వెంకటేష్,అశ్వర్థ నారాయణ, జయచంద్ర,కుమ్మర మోహన, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ క్రిష్ణ,డీలర్ సూర్య నారాయణ, యామినేటర్ ప్రతాప్, భూత్ కన్వీనర్ కుమ్మర వెంకట శివ, భూత్ కన్వినర్ రవీంద్ర చౌదరి, మాజీ డీలర్ శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ భాష, మాజీ ఎంపీటీసీ గంగాద్రి,డీలర్ మునిస్వామి,వాల్మీకి సోమశేఖర్, అరవింద్,కిష్టప్ప, బాబు,ఉమాపతి, క్రిస్టా, గంగాద్రి, జనసేన రమణ,గంగంపల్లి సుబహాన్ పాల్గొన్నారు.

## నాయుడుపేట గురుకులాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 17 :** నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను శుక్రవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, వంట గదులను సందర్శించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం,వారికి అవసరమైన వసతులు,పాఠశాల ఆవరణలో పారిశుధ్యం తదితర విషయాలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్,సూళ్లూరుపేట



నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అవధానం సుధీర్,పరసా రాజా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాయల సీమను రతనాలసీమగా అభివృద్ధి చెయ్యాలి



పత్తికొండ టౌన్ సూర్య వాస్తవం అక్టోబర్ 17: కడప ఉక్కు ఫ్యాక్టరీ కర్నూలు జిల్లా వేదావతి ప్రాజెక్టు అనంతపురం జిల్లా పారిశ్రామిక హబ్ చిత్తూరు జిల్లా అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలనీ ప్రధానమంత్రిని కలిసి తెలిపిన బిజెపి పత్తికొండ అసెంబ్లీ ఇంచార్జ్ గోవర్ధన్ నాయుడు ఒకప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాయలు ఏలిన రాజ్యంలో రతనాలను రాసులు, రాసులుగా పోసి అమ్మేవారని అలాంటి ప్రాంతం రాయలసీమగా ఏర్పడి రతనాలు ఉండే ప్రాంతమైన చోళులు పరిపాలన ప్రాంతమని ఈ ప్రాంతంలో రాజులు కాలంలోనే పవిత్రమైనటువంటి దేవాదాయాలు గొప్ప గొప్ప ప్రదేశాలు ఇక్కడి ప్రాంతంలో ఇప్పుడు గోల్డ్ మైన్స్ మైనింగ్ వెలికి తీసే పనులు మొదలయ్యాయని ఇవన్నీ గుర్తుపెట్టుకుని మన కర్నూలు జిల్లా జి స్ టీ బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పర్యటనకు వచ్చిన సందర్భంగా పత్తికొండ అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ గోవర్ధన్ నాయుడు ప్రధానమంత్రిని కలిసిన సందర్భంలో ఒకే ఒక మాట మీ హయాంలోనే రాయలసీమను రతనాలసీమగా చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## రిపోర్టర్ సురేంద్ర నాథ్ భార్య మృతికి ఘన నివాళులు




**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** గోరంట్ల పట్టణ కేంద్రంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సురేంద్ర నాథ్ భార్య శోభ అనారోగ్య కారణాల వలన శుక్రవారం మధ్యాహ్నం స్వర్గస్తులయ్యారు, వారి బౌతిక కాయానికి పూలమాలలు వేసి టీడీపీ నాయకులు ఘన నివాళులు అర్పించారు,టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి మరియు రాష్ట్ర హస్త కళల అభివృద్ధి డైరెక్టర్ సోమశేఖర్, టీడీపీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, మాజీ వార్డ్ మెంబెర్ పసుపులేటి శ్రీనివాసులు, కసిరెడ్డి పల్లి రాజారెడ్డి, కురుబ మహేంద్ర, మామిడికాయల హరిప్రసాద్, కురుబ మల్లికార్జున,గంగిరెడ్డి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి సతీమణి మృతికి నివాళులు అర్పించిన కూటమి నాయకులు



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** గోరంట్ల ఆంధ్రజ్యోతి విలేకరి సురేంద్ర నాథ్ భార్య శోభ అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కూటమి నాయకులు, నివాళులు అర్పించారు, జిఎం సురేష్, పట్టణ కన్వీనర్ రఘునాథరెడ్డి ,వార్డు నెంబర్ నాగరాజు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్ అజ్మతుల్లా,ఎస్టి ఎస్సి విజిలెన్స్ మోంటింగ్ కమిటీ మెంబర్ ఉమా శంకర్, బిజెపి నాయకులు సురేష్ ,బిజెపి మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ ,బిజెపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొట్టు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వైఎస్సార్సీపీ నేత కుమారుడి వివాహంలో పాల్గొన్న నైరుతి రెడ్డి,చెన్నకేశవరెడ్డి



**పామిడి -సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** మండలంలోని కత్రిమల వైఎస్సార్సీపీ నాయకులు పేమ్మక శివరాం రెడ్డి కుమారుడు సంతోష్ రెడ్డి,కవితారెడ్డిల వివాహ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి జిల్లా వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.నైరుతిరెడ్డి,జిల్లా వైఎస్సార్సీపీ ఆర్గనైజేషన్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి, హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి,కత్రిమల్ల సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, పామిడి పట్టణ కన్వీనర్,నాగూర్ ఈశ్వర్ రెడ్డి, పామిడి మండలం కన్వీనర్, రామకృష్ణనాయక్, నారాయణరెడ్డి రామకృష్ణారెడ్డి దామోదర్ రెడ్డి రామచంద్రయ్య ముత్యాల రెడ్డి పురంధర్ రెడ్డి, సూరి, తుల్లబాయ్, కండ్లపల్లి, సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, పార్వతీశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రంగం వెంకటేష్,నాగేష్ యాదవ్,నాందేవ్, సూరి,వాలంటీర్లు, బూర్గలశివ యాదవ్, రమేష్, బోయశీన, కత్రిమల,మాజీ సర్పంచ్, బోయసుధాకర్, కత్రిమల చిన్నరెడ్డి, తదితర తదితర మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు శ్రేణులు పాల్గొన్నారు.

# అందర్నీ థ్రిల్ చేసే 'జటాధర'



హీరో సుధీర్ బాబు నటిస్తున్న సూపర్ నేచురల్ ఫాంటసీ థ్రిల్లర్ 'జటాధార'. నవంబర్ 7న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో అగ్ర కథానాయకుడు మహేష్ బాబు ఈ చిత్ర ట్రైలర్‌ను లాంచ్ చేశారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంయుక్తంగా నిర్మించాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ,'ట్రైలర్ లాంచ్ చేసిన మహేష్ బాబుకి థాంక్యూ. చిన్నప్పుడు విన్న 'ఓ స్త్రీ రేపు రా', 'లంకె బిందెలు' విన్నప్పుడు చాలా థ్రిల్ ఫీల్ అవుతాం. వెంకట్ వచ్చి కథ చెప్పినప్పుడు అంతేగా థ్రిల్ అనిపించింది. ఆడియన్స్ కూడా థియేటర్స్‌లో అదే థ్రిల్ ఫీల్ అవుతారు. ఈ సినిమాలో అద్భుతమైన కథ ఉంది. చాలా మంచి ఎమోషన్స్ ఉంటాయి. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు. సోనాక్షి చేసిన పెర్ఫార్మెన్స్ ఇంకెవరు కూడా మ్యాచ్ చేయలేరు. ధన పిశాచి పవర్ ఫుల్‌రోల్. శిల్పా క్యారెక్టర్ ఇందులో చూస్తే భయమేస్తుంది. సినిమా ఒక దమ్ బిర్యానిలా తయారైంది' అని తెలిపారు.

'ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా. చాలా స్పెషల్. ధన పిశాచి లాంటి రోల్ ఇప్పటివరకూ చేయలేదు. ఒక యాక్టర్‌గా ఇలాంటి క్యారెక్టర్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది' అని హీరోయిన్ సోనాక్షి సిన్హా చెప్పారు. శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ,"బ్రహ్మ' వచ్చిన చాలా ఏళ్ల తర్వాత మళ్లీ ఈ సినిమాతో తెలుగులోకి రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది' అని తెలిపారు. 'తెలుగు ఇండిస్ట్రీ మాకు చాలా స్పెషల్. ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని కాన్ఫిడెంట్‌గా ఉన్నాం' అని నిర్మాత ఉమేష్ చెప్పారు. నిర్మాత ప్రేరణ అరోరా మాట్లాడుతూ,'మాకు సపోర్ట్ చేసిన జీ స్టూడియోస్‌కి కృతజ్ఞతలు. సుధీర్ బాబుకి నేను పెద్ద ఫ్యాన్‌ని. ఆయన వల్లే ఈ సినిమా తెలుగులో చేయగలిగాం' అని అన్నారు. మరో నిర్మాత శివిన్ నారంగ్ మాట్లాడుతూ,'ఇది బ్లాక్ బస్టర్ స్క్రిప్ట్. తప్పకుండా సినిమా మీ అందరికీ నచ్చుతుంది' అని తెలిపారు.

# 'తెలుసు కదా..'కి విశేష ప్రేక్షకాదరణ



హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం 'తెలుసు కదా'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వం వహించారు. శుక్రవారం గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, 'ఈ సినిమాని నేను చేయాలని డిసైడ్ అయినప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. యాక్టర్‌గా కాదు, రైటర్‌గా భయం ఉండేది. ప్రతి సీన్‌లో పంచులు లేకపోతే థియేటర్‌లో ప్రేక్షకుల్ని హోల్డ్ చేయగలమా లేదా అనే భయం ఉండేది. ఈరోజు నాకు ఆ భయం పోయింది. ఈ సినిమాని విమల్ థియేటర్లో చూశాను. హౌస్ ఫుల్ షోస్ చూస్తుంటే మేము సక్సెస్ అయ్యామనే ఆనందం కలిగింది. సినిమాకి అన్ని చోట్ల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాని ఫ్రెండ్స్, పేరెంట్స్, ఫ్యామిలీ ఎవరితో కలిసి వెళ్లిన సరే ఎంజాయ్ చేస్తారు. ఈ దీపావళికి మీకు హ్యాపీ మెమోరీ అవుతుంది' అని తెలిపారు. 'ఇది నా ఫస్ట్ ఫిలిమ్. సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఉంది. ఆడియన్స్ సినిమాకు అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. ప్రీమియర్స్ నుంచి గ్రేట్ రియాక్షన్ వచ్చింది. మేము కనెక్ట్ అయిన పాయింట్‌కి ఆడియన్స్ కూడా అంతే అద్భుతంగా కనెక్ట్ కావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది' అని డైరెక్టర్ నీరజ కోన చెప్పారు.

# పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్‌గా శివాజీ



శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పై రెండవ ప్రాజెక్టుగా సుధీర్ శ్రీరామ్ రచన, దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. శివాజీ, లయ జంటగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా మరోసారి ఈటీవీ విన్‌తో కలిసి శివాజీ పనిచేస్తున్నారు. 'నైన్టీస్' వెబ్ సిరీస్‌లో శివాజీతో కలిసి నటించిన బాల నటుడు రోహన్, అలీ, ధనరాజ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంలో పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్‌గా కనిపించనున్న శివాజీ ఎంతో నిజాయితీపరుడైన వ్యక్తి. తప్పుని సమర్థించని మనస్తత్వం, అన్యాయాన్ని సహించలేని క్యారెక్టర్. తన వల్ల మాత్రమే కాదు, ఏ ఒక్కరి వల్ల కూడా జనం ఇబ్బంది పడకూడదు అని ఆలోచించే మనిషి. భార్యా బిడ్డలే ఇతని ప్రపంచం. వాళ్ళని ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమిస్తాడు. వాళ్ళ దాకా వస్తే ప్రాణం ఇవ్వడానికైనా వెనుకాడని మనిషి. దీపావళి పండుగ సందర్భంగా ఈ చిత్రం నుండి పోస్టర్ విడుదలైంది. ఆ పోస్టర్ చూస్తుంటే గ్రామీణ వాతావరణంలో శ్రీరామ్ తన కుటుంబంతో కలిసి దీపావళి పండుగ చేసుకునేందుకుగాను పటాసులు తీసుకుని వెళుతున్నట్లు అర్థమవుతుంది. ఈ చిత్రానికి నిర్మాత : శివాజీ సొంటినేని, రచన %-% దర్శకత్వం : సుధీర్ శ్రీరామ్, సంగీత దర్శకుడు : రంజిన్ రాజ్, ఎడిటర్ : బాలు మనోజ్.డి, కెమెరామెన్ : రిత్విక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ప్రసాద్ లింగం, ధీరజ్.పి.



# తన్వీశర్మ నవ చరిత్ర

**- క్వార్టర్స్ విజయంతో పతకం ఖాయం**

**- ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్స్**

**గువహటి:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్స్‌లో భారత యువ షట్లర్ తన్వీ శర్మ (16) చరిత్ర సృష్టించింది. 2008 తర్వాత ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్స్ సింగిల్స్ విభాగంలో పతకం సాధించనున్న తొలి షట్లర్‌గా తన్వీ శర్మ నిలువనుంది. గువహటిలోని నేషనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లో శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో టాప్ సీడ్ తన్వీ శర్మ 13-15, 15-9, 15-10తో సకి మట్సుమోటోపై మెరుపు విజయం సాధించింది. 47 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో తన్వీ శర్మ తొలి గేమ్‌లో తడబాటుకు గురైంది. జపాన్ అమ్మాయి సకి 15-13తో తన్వీ శర్మకు షాక్ ఇచ్చింది. కానీ వేగంగా పుంజుకున్న తన్వీ శర్మ సూపర్ ర్యాలీలకు తోడు మెరుపు వేగంతో స్మాష్‌లు సంధించింది. నెట్ దగ్గర సకిని తికమక పెట్టి వరుస సెట్లలో స్పష్టమైన ఆధిపత్యం చూపించింది. నేడు సెమీఫైనల్లో చైనా షట్లర్ షి య లియుతో తన్వీ శర్మ పోటీపడనుంది. 2008 ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్స్‌లో దిగ్గజ షట్లర్ సైనా నెహ్వాల్‌కు భారత్‌కు చారిత్రక పతకం అందించిన సంగతి తెలిసిందే.



పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో జ్ఞానదత్తు పరాజయం పాలయ్యాడు. చైనా షట్లర్ లియు యాంగ్ యు చేతిలో 11-15, 13-15తో జ్ఞానదత్తు ఓటమి చెందాడు. వరుస సెట్లలో నిరాశపరిచిన జ్ఞానదత్తు పతకానికి అడుగు దూరంలో నిలిచిపోయాడు. పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో భార్గవ్ రామ్, విశ్వతేజ్‌లు 12-15, 10-15తో నాల్గో సీడ్ చైనా షట్లర్ల చేతిలో వరుస గేముల్లో ఓటమి పాలయ్యారు. మహిళల సింగిల్స్‌లో పతక ఫేవరేట్, ఎనిమిదో సీడ్ ఉన్నతి హుడా నిరాశపరిచింది. థారులాండ్ అమ్మాయి, రెండో సీడ్ అన్యపత్‌తో క్వార్టర్స్ పోరులో 12-15, 13-15తో ఉన్నతి హుడా పరాజయం పాలైంది. మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో భవ్య, విశాఖ జోడీ 9-15, 7-15తో వరుస గేముల్లో భంగపాటుకు గురైంది.

# హైదరాబాద్ 400/7

**- కెప్టెన్ తిలక్ వర్మ డకౌట్**



**హైదరాబాద్:** రంజీ ట్రోఫీ (ఎలైట్) గ్రూప్-డి తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ ఎదురీదుతోంది. ఢిల్లీ తొలి ఇన్నింగ్స్‌లో 529/4 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లరేషన్ ప్రకటించగా.. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 400/7తో పోరాడుతోంది. 106.4 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయిన హైదరాబాద్.. తొలి ఇన్నింగ్స్‌లో మరో 129 పరుగుల వెనుకంజలో నిలిచింది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (132, 196 బంతుల్లో 15 ఫోర్లు) సెంచరీతో మెరువగా, అనికెత్ రెడ్డి (87, 100 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధనాధన్ అర్థ సెంచరీతో రాణించాడు. కెప్టెన్ తిలక్ వర్మ (0) ఎదుర్కొన్న రెండో బంతికే వికెట్ కోల్పోవటంతో హైదరాబాద్ కష్టాల్లో కూరుకుంది.

రాహుల్ సింగ్ (35), హిమతేజ (29) సైతం నిరాశపరిచారు. వరుణ్ గౌడ్ (57, 112 బంతుల్లో 5 ఫోర్లు), రాహుల్ రాదేశ్ (41 నాటౌట్, 93 బంతుల్లో 4 ఫోర్లు) రాణించారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి రాహుల్ అజేయంగా క్రీజులో నిలిచాడు. మరో వికెట్లు చేతిలో ఉండగా తొలి ఇన్నింగ్స్ లోటు పూడ్చుకునేందుకు హైదరాబాద్ నేడు బరిలోకి దిగుతోంది. రంజీ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్‌కు నేడు ఆఖరు రోజు కావటంతో టెయిలెండర్లు అద్భుతం చేస్తేనే హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ లోటు నుంచి బయటపడగలదు. ఢిల్లీ బౌలర్లలో స్పిన్నర్ ఆయుశ్ బదోని (5/69) ఐదు వికెట్ల ప్రదర్శనతో మాయ చేశాడు.

# భారత కబడ్డీ జట్టుకోచ్‌గా శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్ : బహ్రెయిన్‌లో జరుగనున్న 3వ యూత్ ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత కబడ్డీ జట్టుకు తెలంగాణకు చెందిన లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి కోచ్‌గా వ్యవహరించనున్నాడు. 2005 ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన జట్టులో శ్రీనివాస్ రెడ్డి సభ్యుడు. ప్రొ కబడ్డీలో తెలుగు టైటాన్స్ సహా హర్యానా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్‌కు కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. భారత సీనియర్ మహిళల జట్టుకు సైతం శిక్షణ సారథ్యం వహించిన శ్రీనివాస్ రెడ్డికి జాతీయ కోచ్‌గా మరో అవకాశం దక్కింది.



తెలంగాణ కబడ్డీ సంఘం అధ్యక్షుడు కాసాని వీరేశ్, కార్యదర్శి మహేందర్ రెడ్డిలు శ్రీనివాస్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

# 2027 కప్ గెలిచేదాకా రోహిత్ ఆగడు: దినేశ్ కార్తీక్

**హైదరాబాద్:** టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వయసు 38 ఏళ్లు కావడంతో అతని అంతర్జాతీయ కెరీర్ ముగింపు దశకు చేరుకుందనే చర్చ జరుగుతోంది. మరో రెండేళ్లలో రానున్న 2027 వన్డే ప్రపంచకప్‌లో అతను ఆడతాడా? లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్న తరుణంలో భారత మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రాబోయే వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ పాత్ర అత్యంత కీలకమని, భారత జట్టుకు అతను చాలా అవసరమని కార్తీక్ అభిప్రాయపడ్డాడు.



'క్రిక్‌బజ్'తో మాట్లాడుతూ దినేశ్ కార్తీక్ ఈ విషయంపై స్పందించాడు. "2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమి తర్వాత, వన్డే కప్ గెలవాలనే కసి రోహిత్‌లో ఇంకా బలంగా ఉంది. 2024 టీ20 ప్రపంచకప్ గెలిచి కెప్టెన్‌గా తన కలను నెరవేర్చుకున్నా, 50 ఓవర్ల కప్ గెలవాలనే కోరిక అతనిలో ఇప్పటికీ మండుతూనే ఉంది" అని కార్తీక్ వివరించాడు. రోహిత్ శర్మ బ్యాటింగ్ ఫామ్‌ను కార్తీక్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. "2023 ప్రపంచకప్ తర్వాత రోహిత్ గణాంకాలు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. అతను 48 సగటుతో వెయ్యికి పైగా పరుగులు సాధించాడు. అతని స్ట్రైక్ రేట్ గురించి మనందరికీ తెలిసిందే. రాబోయే 2027 వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుంటే, బ్యాటర్‌గా రోహిత్ జట్టుకు చాలా ముఖ్యం. అతను పూర్తి మనసు పెట్టి ఆడితే, కచ్చితంగా ఆ టోర్నీలోనూ రాణిస్తాడనే నమ్మకం నాకుంది" అని డీకే పేర్కొన్నాడు.

# స్త్రీనిధి పేద మహిళల పెన్నిధి

## స్త్రీనిధి బ్యాంకు గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** స్త్రీనిధి స్వయం సహాయక సంఘాలలోని మహిళలకి జీవనోపాధులు పెంపొందించుకోవడానికి, ఆర్థిక అవసరాలకు తక్కువ వడ్డీతో రుణ సదుపాయం స్త్రీనిధి ద్వారా అందు తున్నదనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు డి ఆర్డిఏ-వెలుగు లో ఉన్న స్త్రీనిధి బ్యాంకు ద్వారా 48 గంటలలో జీవనోపాధులకు రుణం అందు తున్నదన్నారు, .సంఘానికి గరిష్టంగా 5 లక్షల వరకు రుణం పొందే అవకాశం , స్త్రీనిధి లో 11 శాతం తక్కువ వడ్డీ తో , ఎంచుకున్న జీవనోపాధి బట్టి మహిళకు 1 లక్ష వరకు రుణం సదుపాయం పొంది 12 నుండి 36 కంతులలో సులభంగా చెల్లించే వెసులుబాటు. స్త్రీనిధి సురక్ష ఋణ పథకం ద్వారా రుణం తీసుకున్న మహిళ ఆకస్మికంగా మరణిస్తే రుణం మొత్తం మాఫీ , దరఖాస్తు, ప్రాసెసింగ్ ఫీజు , పెనాల్టీ ఛార్జీలు లేవు , రుణం తీసుకున్న వారు సురక్షితంగా డిజిటల్ చెల్లింపు, స్త్రీనిధి ఋణ రికవరీ యాప్ ద్వారా రికవరీ తిరిగి చెల్లించే అవకాశం ఉంటుందన్నారు,ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లా లో 23411 మంది స్వయం సహాయక సభ్యులకు 234 కోట్లు అందించే ఏర్పాటు , ఇప్పటి వరకు 9903 మంది సభ్యులకు 89 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం సహాయక సంఘాల సభ్యులు జీవనోపాధులు ఏర్పాటు చేసుకొని ఆదాయం పెంపొందించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి



**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని ఆ కాలనీవాసులు శుక్రవారం కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ, విన్నమాల గిరిజన కాలనీ వద్ద రైల్వే గేటు మరమ్మత్తుల పనులతో రైల్వే అధికారులు స్థానిక దళిత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్ కు వివరించారు.తమ ప్రాంతంలో రైల్వే గేటు మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు.తమ సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. సానుకూలంగా కలెక్టర్ స్పందించి వెంటనే సులూరుపేట ఆర్డీవో కి ఫోన్ చేసి ఈ సమస్యని త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తడుకు చందు,గోవిందు శ్రీనివాస్, జడ వెంకటేష్ ,కప్పల ముని రాజా, అజయ్,కుమార్,రామోజీ, వెంకటరమణయ్య,దారా శేఖర్, అజయ్,వినోద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేస్తున్నాం

**తిరుపతి కార్పొరేషన్ సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** ప్రతి డివిజన్ లోనూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక 35 వ వార్డు భవాని నగర్ లో సుమారు 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజీ కాలువలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య లు ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో రాష్ట్ర బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ లు పాల్గొన్నారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పలు డివిజన్ లలో ఇప్పటికే రోడ్లు వేయడం జరిగిందని, మళ్ళీ 50 లక్షల రూపాయలు వెచ్చించి రోడ్లు, భూగర్భ డ్రైనేజి కాలువలు భవానీ నగర లో నిర్మించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా 50 కోట్ల నిధులతో నగరంలోని పలు డివిజన్ లలో అభివృద్ధి పనులను వేగంగా చేస్తున్నామని ఆయన తెలిపారు. రోడ్లు, మురుగునీటి కాలువల పూర్తి,విద్యుత్ దీపాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు . కాగా నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. 15 వ ఫైనాన్స్ కమిషన్ నుంచి 30కోట్ల తో చేపట్టిన పనులు త్వరలోనే పూర్తి కానున్నట్లు తెలిపారు.

# ఆడపిల్లల అభివృద్ధే దేశ ప్రగతికి సోపానం

## - డీయంహెచ్‌వో డా.ఈబి.దేవి





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, అక్టోబర్ 17 :** అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం అనంతపురంలోని డియంహెచ్ఓ కార్యాలయం ఆవరణం నుండి డియంహెచ్ఓ డా.ఈబి.దేవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. డియంహెచ్ఓ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ కార్యక్రమం డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగగా, అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు ఈ నెల 11 నుంచి 18 వరకు ఆడపిల్లలను కాపాడండి అను నినాదంపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆడపిల్లలకు విద్య, ఆరోగ్యం, భద్రత, సమానత్వం, వంటి హక్కులపై అవగాహన ఉండాలని తెలిపారు. నేటి సమాజములో బాలికలను కూడా బాలురతో అన్నింట సమానంగా చూడాలని, ఎలాంటి లింగ వివక్షత చూపరాదని, బాలికలు, బాలురతోపాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా.నారాయణస్వామి, డా.జయలక్ష్మి, కార్యాలయం ఏఓ గిరిజా మనోహర్ రావు, డెమో నాగరాజు, హెచ్ఈఈఓ త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓలు గంగాధర్, విజయ భాస్కర్, వెంకటేష్, కిరణ్ మరియు వివిధ కళాశాల నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ పుట్టపర్తి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో రాత్రి బస





**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పుట్టపర్తిలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి సందర్శించి విద్యార్థుల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల వసతి, ఆహార నాణ్యత, పరిశుభ్రత, విద్యా సదుపాయాలు, మరియు ఇతర సౌకర్యాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు, కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.తర్వాత కలెక్టర్ గారు విద్యార్థులతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసు కున్నారు, విద్యార్థులు ధైర్యంగా చదువుకుని మంచి స్థానాల్లో నిలవాలని సూచించారు. "ప్రభుత్వం మీ భవిష్యత్తు కోసం అన్నివిధాలుగా కృషి చేస్తోంది. మీరు కష్టపడి చదివి విజయాలను సాధించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.తదుపరి కలెక్టర్ రాత్రి అదే వసతి గృహంలో బస చేసి విద్యార్థుల దైనందిన జీవన విధానాన్ని దగ్గరగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో పరిశుభ్రత, భోజన మెనూ, మరియు భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ వార్డెన్ టి . విజయ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ హాజరులో పారదర్శకత తప్పనిసరి

## డ్వామా పథక సంచాలకుడు సి.వి. శ్రీనివాస ప్రసాద్

**పెళ్లకూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 17:** పెళ్లకూరు మండలంలోని చావలి గ్రామపంచాయతీలో జరుగుతున్న పంట కాలువ పనులను డ్వామా పథక సంచాలకులు సి.వి. శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న శ్రామికులతో మాట్లాడుతూ, ప్రతి గ్రూపులో 10 మంది శ్రామికులు సమన్వయంగా పనిచేస్తూ వారి కృషికి తగిన పారితోషికం అందించాలన్నారు. శ్రామికులు రోజువారీ కొలతల ప్రకారం పనులు పూర్తి చేసి ?300 రోజువారీ వేతనం, వారానికి ?1,800, సంవత్సరానికి ?30,000 వరకు సంపాదించి కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవచ్చని తెలిపారు.

**హాజరులో 100% పారదర్శకత అవసరం**

ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ హాజరులో 100 శాతం పారదర్శకత పాటించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన నియమావళి అమలు చేస్తున్నాయని శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతిరోజూ పనిచేస్తున్న శ్రామికుల ఫొటోలు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అధికారులు పరిశీలిస్తున్నారని, ఏవైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ఉపాధి హామీ పథకం ద్వారా 'మినీ గోకులంలు' సద్వినియోగం చేసుకోండి**

ఉపాధి హామీ పథకం ద్వారా పశువులు ఉన్న రైతులు వెటర్నరీ శాఖ ద్వారా మినీ గోకులంలకు దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన వారికి శాంక్షన్ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. గోకులం నిర్మాణంతో పాటు పశుగ్రాసం (ఫాడర్) పెంపకానికి కూడా ఉపాధి హామీ పథకం మద్దతు అందిస్తుందని వివరించారు.

**రైతులకు పళ్ళు, పూల తోటల ప్రోత్సాహం**

ఉపాధి హామీ పథకం ద్వారా నిమ్మ, మామిడి, బత్తాయి, జీడి, తైవాన్ జామ, సపోటా, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, జామున్ నేరేడు, చింత, డ్రాగన్ ఫ్రూట్, ఆపిల్ బేర్, గులాబీ, మల్లె, మునగ వంటి పండ్ల, పూల



తోటలను రైతులు సాగు చేస్తే మూడు సంవత్సరాల పాటు సాగు ఖర్చులు, సస్యరక్షణ, వాచ్ అండ్ వార్డ్, ఎరువులు, మెటీరియల్ బిల్లులు వంటి ఖర్చులకు ఆర్థిక సహాయం అందించబడుతుందని పథక సంచాలకులు వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కార్యక్రమాధికారి డి. చంద్రశేఖర్ రాజు, ఎపిడీ ప్రేమ్‌కుమార్, జూనియర్ ఇంజనీర్ బాలాజీ రావు, టెక్నికల్ అసిస్టెంట్లు సోము, అరుణ, క్షేత్ర సహాయకులు ఆనందయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854